ఎడిటర్
గడ్డం కేశవమూర్తి

# వరంగల్ వాయిస్

www.warangalvoice.net
Evening Daily

వరంగల్ | సంపుటి : 02 | సంచిక : 106 శనివారం | 13 ఆగష్టు 2022 | పేజీలు : 9 | వెల రూ. 5

## ధీరవనిత శ్రీదేవసేన



- సమర్థ అధికారి పాఠశాల విద్యా రాష్ట్ర సంచాలకులు అల్లమరాజు శ్రీదేవసేన
- శాఖ ఏదైనా సమర్థవంత నిర్వహణ
- రాజీపడని నైజం.. ప్రజా ప్రయోజనమే లక్ష్యం
- పాఠశాల విద్యావ్యాప్తికి ప్రత్యేక ప్రణాళికలు
- కలెక్టర్ గా బాలికలు, మహిళల కోసం వినూత్న కార్యక్రమాలు

8లో





# వందే 'తిరంగా'

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఫ్రీడమ్ ర్యాలీలు వాడవాడలా సంబురంగా నిర్వహించారు. హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుంచి జేఎన్ఎస్ వరకు నిర్వహించిన ఫ్రీడం ర్యాలీలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, చీఫ్ విప్ వినయ్ భాస్కర్ , జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హసన్ పర్తి ఎర్రగట్టుగుట్ట నుంచి హసన్ పర్తి వరకు ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో వందలాది మంది ప్రజలు జాతీయ జెండా పట్టుకుని నడువడం ఎంతగానో ఆకట్టుకుంది. -వరంగల్ వాయిస్ ప్రతినిధి

## ఏడేండ్ల తర్వాత ఇంటికి..

- తప్పిపోయి చెన్నైలోని అన్బగం రిహాబిలిటేషన్ సెంటర్ ను చేరిన లక్ష్మి
- హనుమకొండ పోలీసుల సహకారంతో కుటుంబ సభ్యుల చెంతకు..



9లో

## 'వజ్రోత్సవ' సిద్దేశ్వరుడు



హనుమకొండ సిద్దేశ్వరుడిని స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం త్రివర్ణ పతాక ఆకారంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# రేవంత్ కు మునుగోడు సవాల్

గెలుపు కోసం తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం

ఉప ఎన్నికలో గెలిస్తే ఫుల్ మైలేజ్..

ఫలితం తేడా వస్తే సీనియర్ల బంతాట తప్పదు

అందుకే వరుస కార్యక్రమాలతో ముందుకు పోయేలా ప్లాన్

పార్టీల 'అధినేత'లకు మునుగోడు ముచ్చెమటలు పట్టిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు సెమీఫైనల్స్ గా ప్రచారం జరుగుతుండడంతో పార్టీల్లో హైటెన్షన్ నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరుతుండడంతో పీసీసీ చీఫ్ రేవంత్ కు ఈ ఎన్నిక సవాల్ గా నిలువనుంది. రేవంత్ పీసీసీ పగ్గాలు చేపట్టిన తర్వాత వస్తున్న రెండో ఎన్నిక ఇది. హుజురాబాద్ లో పరాజయం తర్వాత వస్తున్న ఎన్నిక కావడంతో కచ్చితంగా గెలువాల్సిన పరిస్థితి. ఫలితం తారుమారైతే మాత్రం రేవంత్ కు ఇంటాబయటా తలపోట్లు ఎదురుకావొచ్చు.

-వరంగల్ వాయిస్, మునుగోడు



2లో

# రేవంత్ కు మునుగోడు సవాల్



**వరంగల వాయిస్, మునుగోడు:** మునుగోడు ఉప ఎన్నిక ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారింది. ఇక్కడ గెలవడంతో పాటు బలిమి చాటుకోవడం ద్వారా వచ్చే సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధం చేసుకోవాలని చూస్తోంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడుకుంటారు. అందుకే సాధారణ ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా భావిస్తున్న మునుగోడు ఉప ఎన్నికలో చావో రేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. ఈ ఎన్నికలోనూ ఓటమిపాల్కెతే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఖాతాలో మరో ఓటమి నమోద్కె ఆయన ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉండటంతో వరుస కార్యక్రమాలకు పీసీసీ సిద్ధమైంది. ఇక నుంచి ఏ కార్యక్రమమైనా మునుగోడు కేంద్రంగా చేపట్టాలని ఆ మేరకు గెలుపు దిశగా వెళ్లాలని కాంగ్రెస్ పెద్దలు నిర్ణయించారు. నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నేతలు, ఎంపీలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండగా ఇతర నేతలతో రేవంత్‌రెడ్డి కార్యాచరణకు సిద్ధమయ్యారు. ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు ఈ నెల 13 నుంచి 20 వరకు వరుస కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో రాజగోపాల్‌రెడ్డి సోదరుడు వెంకట్‌రెడ్డి ఎలాగూ సహకరించకపోగా తమ్ముడి గెలుపునకే ప్రాధాన్యం ఇస్తారు. అందుకే రేవంత్ ఒంటరి పోరాటం చేయక తప్పదు. ఈ క్రమంలో వరుస కార్యక్రమాలతో మునుగోడులో తన ప్రణాళికను సిద్ధం చేశారు. పాదయాత్రలతో పాటు చిన్నచిన్న సభలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. ఈనెల 21న చండూరులో జరిగే సభలో అమిత్ షా సమక్షంలో రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరనున్నారు. సభ జరిగే రోజు లేదా ముందు రోజు పెరిగిన వంటగ్యాస్ ధరలను నిరసిస్తూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఖాళీ సిలిండర్లతో గ్రామగ్రామాన బీజేపీకి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసేలా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. నల్లగొండ, యాదాద్రి జిల్లాల పార్టీ అధ్యక్షులు, మునుగోడు ఎన్నికల ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిలతో పాటు ఐదుగురు సభ్యుల కమిటీతో రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ గురువారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. ఆజాదీకా అమృతోత్సవ్‌లో భాగంగా కాంగ్రెస్ నేతలు 75 రోజుల పాటు దేశ వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి భువనగిరి నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపట్టారు. శనివారం ఆయన యాత్ర మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లో కొనసాగుతుంది. ఈ తరుణంలో అనిల్ కుమార్‌రెడ్డితో కలిసి నారాయణపురం నుంచి చౌటుప్పల్ వరకు 15 కిలోవిరీటర్ల మేర పాదయాత్ర చేసేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. అయితే అనివార్య కారణాల వల్ల ఆయన హాజరుకాలేదు. అలాగే ఈ నెల 14 నుంచి 17 వరకు వరుసగా మండలాల వారీగా పార్టీ నేతలతో రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు. ఈ నెల 14న నాంపల్లి, మర్రిగూడ, 15న స్వాతంత్య దినోత్సవం సందర్భంగా విరామం, 16న మునుగోడు, చండూరు, 17న నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నెల 20న రాజీవ్‌గాంధీ జయంతి ఉత్సవాలను మునుగోడు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. నియోజకవర్గంలో 175 గ్రామాలు ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 మంది కాంగ్రెస్ కీలక నేతలకు ఒక్కొక్క గ్రామాన్ని కేటాయించి వారి ఆధ్వర్యంలో గ్రామంలో ఒకరోజు పాదయాత్రకు షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ కార్యక్రమంతో రాష్ట్రంలోని సీనియర్ నేతలంతా మునుగోడులో ప్రత్యక్షం కానున్నారు.



## విజయ్ చందర్ రెడ్డి ఇంటిపై 'తిరంగా' జెండా

**వరంగల్ వాయిస్, పరకాల:** ఆజాదికా అమృతోత్సవ్ సందర్భంగా హర్ ఘర్ తిరంగ అభియాన్ లో భాగంగా శనివారం బీజేపీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి డా. పెసరు విజయచందర్ రెడ్డి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశభక్తి నినాదాలు మారుమోగాయి.

## దేశ విభజన ఒక చీకటి ఆధ్యాయం



దేశ నిర్మాణం, దేశ సమైక్యత, దేశ రక్షణ, ఇవన్నీ తీయని మాటలతో సాధ్యమయ్యేవి కావు. దేశ ధర్మాల సంరక్షణ కోసం సంఘర్షణ జరుపవలసిన సంక్లిష్టమైన క్షణాలు, ప్రతి జాతి జీవితంలోను తటస్థించటం కద్దు. అటువంటి సంక్లిష్ట క్షణాలలోనే నిజానికి మహాపురుషుల జననం, జీవనం, బలిదానం వంటి మహత్తర ఘటనలు చరిత్ర పుటలలో స్థానం సంపాదించుకుంటాయి. సమాజంలోనే దేశ ధర్మనిష్ఠల కంటే మత విశ్వాసాలకు ప్రాధాన్యం పెరిగిన వేళ మతం ముసుగులో సామ్రాజ్యవాద శక్తులు దేశాన్ని దురాక్రమణ వేళ ఆదిశంకరులు ఉద్భవించారు. కాలినడకన కేరళ నుంచి కాశ్మీరం వరకు సాగారు. తన అద్వైత సిద్ధాంతంలో అఖండ భారతాన్ని ముంచెత్తారు. చతుర్థామాలను స్థాపించి, జాతిలో తిరిగి ఏకాత్మతను నిర్మాణం చేసేందుకు కృషి చేశారు. విదేశీ క్షుద్ర శక్తులు వెల్లువలా భారతదేశం పైకి విరుచుకుపడుతున్న వేళ, స్వార్థపరులైన స్వదేశీ ప్రభువులు వారితో చేతులు కలిపి దేశద్రోహానికి పాల్పడుతున్న వేళ, దేశ సరిహద్దులకే ముప్పు వాటిల్లిన క్షణాన ఒక చాణక్యుడు అవతరించాడు. సరిహద్దు ప్రాంతాల నుంచి విదేశీయుల దురాక్రమణల నుంచి స్వదేశీయుల దురాలోచనల నుంచి కాపాడవలసిన అవసరాన్ని ప్రజలకు తెలియజెప్పేందుకు ప్రజలను జాగృత పరచి విదేశీ సామ్రాజ్యవాద శక్తులను ఎదుర్కొనేందుకు ఉద్యమించాడు. స్వామి వివేకానంద, మహాత్మాగాంధీ ఈ బాటలో నడిచిన మహానుభావులు ఈ భూమిలో ఎందరో. వారి త్యాగాలు, బలిదానాలు, రక్త తర్పణలు అందుకు అవసరం. జాతి అందుకు సిద్ధపడాలి. జాతిని అందుకు సిద్ధం చేయాలి. మన పరంపర, చరిత్ర చెప్పే సత్యం ఇదే.. త్యాగాలు, బలిదానాలు, రక్త తర్పణలను వరచిన కారణంగానే 1947లో దేశం ముక్కలైంది. "దేశం మనకు కన్నతల్లి లాంటిది" కన్నతల్లిని నిలువుగా ఖండించబడుతుంటే ఏ పుత్రుడు సహించలేడు. కాని ఏం చేస్తాం? నేడు విభజనను ఆపాలంటే ముస్లిం దుందుడుకు వాదులకు వ్యతిరేకంగా వీధుల్లో నిలబడి పోరాటం చేయాలి. రక్తతర్పణలకు సిద్ధపడాలి. దురదృష్టవశాత్తు యువకులు నేడు అందుకు సిద్ధంగా లేరు. నాయకులంటారా మేం వృద్ధులమై పోయాం, ఇక పోరాడే ఓపిక మాకు లేదు అని స్వయంగా దేశ విభజన దినాలలో గాంధీజీయే అంగీకరించారు. 1947 విభజన భారతదేశ చరిత్రలో అత్యంత విషాదకరమైన చీకటి అధ్యాయం. స్వాతంత్ర్యం పేరిట రాత్రికి రాత్రి మన మాతృభూమి నిలువునా చీల్చబడింది. భారతమాత దేహంపై పాకిస్తాన్ అనే వ్రణం పుట్టుకొచ్చింది. మహాత్మాగాంధీ, మహర్షి అరవింద, వీరసావర్కర్, సర్దార్ భగత్‌సింగ్ వంటి మహనీయుల ఆశయాలు, ఆకాంక్షలు కల్లలుగా మిగిలిపోయాయి. వేలాది దేశ భక్తుల బలిదానాలు వృథాగా పోయాయి. ఖండిత భారతదేశపు గుండెలపై రేగిన కల్లోలాలు మూడు లక్షల ప్రాణాలను బలిగొన్నాయి. ప్రపంచ చరిత్రలో అతిపెద్ద మారణ హెూమాలలో దేశ విభజన నాటి మారణ హెూమం ఒకటి. అంతకు ఒక దశాబ్దం క్రితం అరవై లక్షల మంది యూదులను గ్యాస్ చాంబర్లలో బంధించో, మరో రకంగానో జర్మన్లు కిరాతకంగా హత్య చేసిన సంఘటనల తరువాతి స్థానం దేశ విభజన కాలంలో బలైపోయిన హిందువులకే దక్కవచ్చు. సింధునది హిందువుల రక్తంతో ప్రవహించిందని చరిత్రకారులు రాశారు. "చరిత్ర నుంచి గుణపాఠాలు నేర్చుకోలేని జాతికి భవిష్యత్తు లేదు" అంటూ గొప్పగా చెబుతూ ఉండేవారు. నెహ్రూ దురదృష్ట వశాత్తు ఆయనెప్పుడూ చరిత్ర నుంచి గుణపాఠాలు నేర్చు కోలేదు. 1947లో దేశ విభజనకు ఏఏ అంశాలు కారణ భూతం అయ్యాయో, కాంగ్రెస్ ఏ సంతుష్టీకరణ మనస్తత్వం ప్రదర్శించిన కారణంగా ముస్లింలీగ్ మొండితనం మరింత పెరగడానికి కారణభూతమైందో అదే విధానాలను స్వాతంత్ర్యానంతరం కూడా కొనసాగించడానికి నెహ్రూ పాల్పడ్డారు. అయితే దేశ విభజన తమ హృదయాలను చిన్నాభిన్నం చేసినంతగా బాధపడిన అచంచల దేశ భక్తులు కూడా దేశంలో లేకపోలేదు. పదవీ వ్యామోహపరులైన పిడికెడు మంది పెద్దల పాపాల ఫలితంగా పవిత్రమైన తమ మాతృభూమి పరాయి పాలనలో పడుతుంటే వారి హృదయాలు క్షోభించాయి. వారికి దేశం ఒక మట్టి గడ్డ కాదు. వారి దృష్టిలో దేశం సజీవ పరమేశ్వర స్వరూపం. తల్లి భారతమాతయే వారికి భారతదేశం.

ఈ భూమిలో అణువణువు కణకణము వారికి అత్యంత పవిత్రమైనది. అందుకే విభజనను వారు సహించలేకపోయారు. విభజన కంటే వారికి మరింత సహించరాని విషయంగా పరిణమించినది. ఆనాటి మననేతల వ్యవహారశైలి దేశ విభజన నాటి గుణపాఠాలను క్షణాలలో విస్మరించి మరలా అదే ఆత్మహత్య సదృశ బుజ్జగింపు విధానానికి పాల్పడుతూ, రాజకీయ స్వార్థం కోసం దేశాన్ని మరొక విభజన దిశగా నడిపించ జూస్తున్న నాయకులను చూసి ఆ అచంచల దేశ భక్తుల హృదయాలు మరింత క్షోభకు గురి అయ్యాయి. త్యాగాలు,రక్త తర్పణలకు జాతి సిద్ధంగా లేదు. కనుక విభజనను అంగీకరించడం మినహా గత్యంతరం లేదు అన్న గాంధీజీ నిరాశాజనక వ్యాఖ్యలు వారి చెవుల్లో ఇంకా గింగుర్లాడుతూనే ఉన్నాయి. మరోసారి దేశ విభజనను అంగీకరించడానికి వీలులేదని వారు నిశ్చయించుకున్నారు. తాము సిద్ధపడడమే కాదు జాతి మొత్తాన్ని సిద్ధం చేయాలని కూడా వారు సంకల్పించుకున్నారు. సంకల్పంలో నుంచి భారతీయ జనసంఘం ఆవిర్భవించింది. ఆ సంకల్పాన్ని సాకారం చేస్తూ ఒక డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానం చేశారు. భారతదేశ చరిత్రలో నూతన పౌరుషమయ అధ్యాయానికి తెరతీయబడింది. ఖండిత భారతపు అఖండత్వం కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ. పాకిస్తాన్ భూభాగంలోని హిందువుల విషయంలో శ్యాం ప్రసాద్, డా. అంబేడ్కర్ ఇరువురూ "జనాభా బదిలీ" విధానాన్ని సూచించారు. డా. అంబేడ్కర్ తన 'థాట్స్ ఆన్ పాకిస్తాన్' పుస్తకంలో అయితే అందుకు అనుసరించవలసిన వ్యూహాన్ని కూడా స్పష్టపరిచారు. అయితే ఆనాడు గాంధీజీ, నెహ్రూ, పటేల్‌లు ఈ విధానాన్ని అంగీకరించలేదు. విభజన తరువాత ఇరు దేశాలు తమతమ భూభాగాలలోని అసంఖ్యాక ప్రజల పరిరక్షణకు పూర్తి బాధ్యత వహించాలన్న నిబంధన మీదనే దేశ విభజనకు తాము అంగీకరించమని ఆ నాయకులు ఇటు శ్యాం ప్రసాద్‌కు, ఆ భూభాగాలలోని హిందువులకు హామీ ఇచ్చారు. కానీ జరిగినది అందుకు పూర్తిగా భిన్నం. భారతదేశం నిబంధనకు కచ్చితంగా కట్టుబడింది. కానీ పశ్చిమ పాకిస్తాన్ విభజన జరిగిన రెండు సంవత్సరాలలోగా తన దేశంలో "మైనారిటీలు" అసలు లేకుండా చేసి ఆ సమస్యను పరిష్కరించుకుంది. ఆ తదుపరి తూర్పు పాకిస్తాన్‌లో కూడా (అంటే తూర్పు బెంగాల్‌లో కూడా) అదే విధంగా అల్ప సంఖ్యాక వర్గమనేది లేకుండా చేసేందుకు ప్రయత్నం పెద్దయెత్తున ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రారంభమైంది. ఎప్పటికప్పుడు హిందువుల ఊచకోత, వెల్లువలా వారు శరణార్థులై పశ్చిమబెంగాల్, అస్సాం, త్రిపురలోకి వచ్చి పడడం వంటి విషాదకర వాస్తవాలు ప్రభుత్వానికి తెలుస్తూనే ఉన్నాయి. కానీ ప్రభుత్వం ఈ విపరీత పరిస్థితిని నివారించేందుకు ధృఢమైన చర్యలేవీ తీసుకోకపోగా ఒప్పందాల పేరిట కాలయాపన చేయసాగింది. శ్యాం ప్రసాద్‌కు ఈ ఒప్పందాలపై ఏమాత్రం విశ్వాసం లేదు. కేవలం పాకిస్తాన్ అంతర్జాతీయంగా తనకు అప్రతిష్ఠ రాకుండా చూసుకునేందుకు మాత్రమే ఒప్పందాల తతంగం నడిపిస్తోందని ఆయనకు తెలుసు. అందుకే నెహ్రూ, లియాఖత్‌ఆలీ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ ఆయన మంత్రి వర్గం నుంచి వైదొలిగారు కూడా. పాకిస్తాన్ దురాక్రమణ కారుల నుంచి కాశ్మీర్ ను కాపాడమని కాశ్మీర్ మహారాజు అభ్యర్థిస్తే ఆ అభ్యర్థనకు ప్రతిస్పందించకుండా సాధ్యమైనంత ఆలస్యం చేశారు నెహ్రూ. చివరికి మహారాజుకు బద్ధ శత్రువైన షేక్ అబ్దుల్లాకు కాశ్మీర్ ప్రధానమంత్రి పదవి ఇచ్చేటట్టు మహారాజునే బలవంతంగా ఒప్పించిన తరువాత మాత్రమే కాశ్మీర్‌కు భారత సైన్యాన్ని పంపించేందుకు ఆయన అంగీకరించారు.



వ్యాసకర్త:
కొలనుపాక కుమారస్వామి,
వరంగల్. సెల్: 9963720669

# జనగామ ప్రభుత్వ ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డులే వైద్యులు





**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులు అందించాల్సిన వైద్యసేవలను సెక్యూరిటీ గార్డులు, ఆయాలు అందిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేసి 24గంటలు వైద్య సేవలను అందించడం కోసం అందుబాటులో వైద్యులను ఉంచాల్సిన ఆసుపత్రి సూపరిండెంట్ రాజకీయంలో మునిగితేలి ఆసుపత్రిని సరిగ్గా పట్టించుకోకపోవడం లేదని పలువురు నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోగులకు అత్యవసర సేవలు అందించే ఎమర్జెన్సీ వార్డు విభాగంలో డాక్టర్లు, నర్సులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆ సమయానికి సిబ్బంది ఎవరూ అందుబాటులో లేరు. ఇటీవల జరిగిన సంఘటనతో ఆసుపత్రి పనితీరు బయటపడింది.

### అవస్థలు పడుతున్న పేషెంట్లు..

జనగామ పట్టణంలోని ఏసీరెడ్డి నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన బొల్లం దాసు అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంతో గురువారం రాత్రి 10గంటల సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. కానీ డాక్టర్లు, సిస్టర్లు ఎవరూ అందుబాటులో లేరు. ఎమర్జెన్సీ విభాగంలో పట్టించుకునే నాధుడే లేకుండా పేషెంట్లు అవస్థలు పడుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. గత్యంతరం లేక అక్కడున్న సెక్యూరిటీ గార్డులే ఈసీజీ టెక్నీషియన్లుగా, డాక్టర్లుగా పరీక్షలు నిర్వహిస్తూ సెలైన్లు ఎక్కిస్తున్నారు. ఆయాలే సూదులు మందులు అందించాల్సిన దయనీయమైన పరిస్థితి జనగామ జిల్లా ఆస్పత్రిలో దాపురించింది. దీంతో ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లే రోగులకు సెలైన్లు అమర్చుతూ, ఇంజెక్షన్లు వేస్తున్న దృశ్యాలు గురువారం రాత్రి జరిగిన సంఘటనతో బయట పడింది.. ఈ విషయం తెలిసినా వైద్యాధికారులు ఏమీ చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

### విస్మయానికి గురైన మంత్రి హరీష్ రావు..

గతంలో జనగామ ఆస్పత్రి సందర్శనకు వచ్చిన రాష్ట్ర వైద్యశాఖ మంత్రి హరీష్ రావు సిగరెట్ పత్తా మీద మందుల చీటీ ఉంటే విస్మయానికి గురయ్యారు. ఈ విషయంపై మంత్రి చర్యలు చేపట్టినా తీరు మారలేదు. ఇప్పటికైనా వైద్యశాఖ మంత్రి హరీష్ రావు, జిల్లా కలెక్టర్, ఉన్నాతాధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## కొత్త పింఛన్ల ఆన్ లైన్ సైట్ బంద్



**వరంగల్ వాయిస్, చిట్యాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న కొత్త పింఛన్లు మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆన్ లైన్ బంద్ చేశారని సీఎం కేసీఆర్ మళ్లీ ఆన్ లైన్ లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆన్ లైన్ సైట్ ఓపెన్ చెయ్యాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య కోరారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ తర్వాత 10 లక్షల మందికి కొత్త పింఛన్లు ఇస్తామని చెబుతోంది. కానీ ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా సైట్ బంద్ చేసిందని చెప్పారు. దివ్యాంగులు, వితంతువులు 57 సంవత్సరాలు నిండిన వారు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎదురు చూస్తున్నారని ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించాలని అందుకు సైట్ ఓపెన్ చెయ్యాలని మల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి మారేపల్లి కొంరయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులలో 'సద్భావన-ఐక్యత' పెంచేందుకే 'యూనిఫామ్'



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం నుంచి విద్యాకానుకగా ఉచితంగా అందజేస్తున్న 2 జతల యూనిఫామ్/ఏకరూప దుస్తువులను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులతో కలిసి సర్పంచ్ శ్రీపతిబాపు పంపిణీ చేశారు. విద్యార్థులలో సద్భావన-ఐక్యతను పెంపొందించడానికే యూనిఫామ్ అని, సర్వ మానవ సమానత్వానికి చిహ్నమే.. ఏకరూప దుస్తువులని అన్నారు. విద్యార్థి లక్ష్య సాధనను, విజ్ఞానాన్ని పెంచుకోవడానికి, రోజువారీ క్రమశిక్షణ అలవర్చుకోవడానికి, గురువు పట్ల, పాఠశాల పట్ల, సన్నిహితులు, తోటివారి పట్ల గౌరవ భావం పెంచడానికి యూనిఫామ్ అవసరం అన్నారు. ఎంపీపీ బి.రాణిబాయి, ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఉపాధ్యాయులు మడక మధు, ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవయవ దానం అత్యున్నతమైన దానం

### డాక్టరు పరికిపండ్ల అశోక్



**వరంగల వాయిస్, విజయవాడ :** అన్ని దానాల్లోకెల్లా అవయవ దానం అత్యున్నతమైనదని, మానవ జన్మకు మహా అవకాశమని, నేత్ర దానంతో అంధుల్లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును, దేహదానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగ పడవచ్చునని, ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలని తెలంగాణ నేత్ర శరీర అవయవదాతలు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు. శనివారం విజయవాడ ఉండవల్లి ప్రాంతంలోని బహుజన ఉద్యమ స్ఫూర్తి కేంద్రం రాజ గృహలో ఎస్ టీఈపీ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న బుద్ధుని బోధనలపై అధ్యయన తరగతులలో భాగంగా ప్రత్యూష సుబ్బారావు అధ్యక్షతన "ప్రపంచ అవయవ దాన దినోత్సవం" (ఆగస్టు 13)ను పురస్కరించుకొని జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలి పోవాలని తెలిపారు. భారతదేశంలో12 లక్షల మంది అంధులు ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేక, నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అనంతరం పాల్గొన్న వారిచే కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. అనంతరం నేత్ర, అవయవ దానం చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రేఖా కృష్ణార్జున రావు, వెంకటరెడ్డి, గమనం, గోలి వీరాంజనేయులు, గోలి సీతారామయ్య, పొట్లూరి దేవి, రామిరెడ్డిలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు అండగా సీఎం కేసీఆర్

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని వారి నివాసంలో సంగెం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 59 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.59 లక్షల 6వేల 844 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ పెళ్లి ఆ కుటుంబానికి భారం కాకూడదనే సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి రూ.100116 అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెళ్లి భారం తగ్గిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు తెరాస ప్రభుత్వం కృషిచేస్తుంటే సంక్షేమ పథకాల అమలుకు అడ్డుగా బీజేపీ నిలుస్తుందని వారికి ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు రావాల్సిన నిధులు ఇవ్వకుండా రాష్ట్రాభివృద్ధికి అడ్డుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలు అధైర్యపడొద్దు : ఎంపీపీ



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** వీఆర్ఏలకు ప్రభుత్వం తప్పక న్యాయం చేస్తుందని ఎంపీపీ డీఎస్ బాలు నాయక్ అన్నారు. వీఆర్ఏలు గత 21 రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని జడ్పీటీసీ కమల రామనాథం, తెల్లబండ తండా సర్పంచ్ శ్రీనునాయక్ తో కలిసి విచ్చేసిన ఆయన సమ్మెకు మద్దతు తెలిపి వీఆర్ఏలతో మాట్లాడారు. వీఆర్ఏలు భయభ్రాంతులకు గురి కావొద్దని ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామి తప్పక నెరవేరుస్తారన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ ద్వారా వీఆర్ఏల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆటో కార్మికులపై సానుకూలంగా ఉండాలి




**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట రైల్వే ఆటో కార్మికులను స్టేషన్ ప్రాంగణంలోకి రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి స్టేషన్ లోకి రావడానికి రుసుం విధించి ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం తెలుసుకొన్న చీఫ్ విప్ వినయ్ భాస్కర్ వెంటనే స్థానిక పార్లమెంట్ సభ్యుడు పసునూరి దయాకర్ ను వెంటబెట్టుకొని కాజీపేట రైల్వే స్టేషన్ కు వెళ్లి రైల్వే అధికారులతో సంప్రదింపులు జరిపారు. వెంటనే బారికేడ్లు తొలిగించాలని రైల్వే అధికారులకు సూచించారు. ఆటో కార్మికుల వద్ద రుసుం వసూలు చేసే ఆలోచనను మానుకొని, ఆదాయం కోసం ప్రత్యామ్నాయ విధానాలు ఆలోచించాలని వారికి తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలపై ఇంతకు ముందే రైల్వే జనరల్ మేనేజర్ తో చర్చించడం జరిగిందని, అవసరమైతే మళ్లీ చర్చిస్తామని తెలిపి అప్పటి వరకు ఆటో కార్మికుల పట్ల సానుకూలంగా ఉండాలని కోరారు. అనంతరం ఆటో కార్మికులు నిర్వహించిన ఫ్రీడమ్ ర్యాలీలో పాల్గొన్నారు

# రేపటి తరాలకు స్ఫూర్తిగా ఫ్రీడమ్ ర్యాలీ

**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** స్వాతంత్ర్యం రావడానికి ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు కష్టపడి ప్రాణత్యాగం చేశారని వారిని స్మరించుకుంటూ చిన్న వారి నుంచి పెద్దల వరకు ఈ ఫ్రీడం ర్యాలీ నిర్వహించడం రేపటి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని టీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ఫ్రీడమ్ రన్ ర్యాలీలో ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఎర్రగట్టుగుట్ట నుంచి హసన్ పర్తి వరకు విద్యార్థులు, యువకులు, వివిధ సామాజిక వర్గాలతో కలిసి ఎమ్మెల్యే చేతిలో జాతీయ జెండా పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించి దేశ భక్తిని చాటారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులతో కలిసి నృత్యం చేసి ఎమ్మెల్యే సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## జాతీయ జెండాలతో ఫ్రీడమ్ రన్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల సందర్భంగా శనివారం ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు ఆధ్వర్యంలో డివిజన్ తెరాస పార్టీ కార్యాలయం నుంచి గ్రీన్ స్క్వేర్ ప్లాజా వరకు జాతీయ జెండాలతో ఫ్రీడమ్ రన్ ర్యాలీ డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన సీఎం కేసీఆర్ కు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షుడు రెడ్డిరాజేశ్వర్, డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి సుమన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్ కుమార్, ఓరం ప్రదీప్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, శ్రీజా నాయక్, కిషోర్, అజాజ్, శ్రవణ్, మిన్ను కుమార్, రాము, తెరాస ముఖ్య నాయకులు మున్సిపల్ జవాన్ దామోదర్, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాలతో ఫ్రీడమ్ రన్ ర్యాలీ

**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న స్వతంత్ర భారత 75 సంవత్సరాలు వజ్రోత్సవ ఉత్సవాల సందర్భంగా శనివారం 31వ డివిజన్ న్యూ శాయంపేట సర్కిల్ నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు జాతీయ జెండాలతో ఫ్రీడమ్ రన్ ర్యాలీని ప్యాసింజర్ ఆటో, ట్రాలీ ఆటోలు, టూ వీలర్, కార్యకర్తలు, నాయకులతో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ఊరేగింపుగా భారీ ర్యాలీ నిర్మించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమానికి వారి సహాయక సహకారాలను అందించిన శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులకు డ్రైవర్లకు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటైజర్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, డివిజన్ మున్సిపల్ జవాన్, కార్మికులు, రాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గంద్రతి రాజు, ఆరుముళ్ల భాస్కర్, సునీల్, రాయుడు, అశోక్, సుధాకర్ పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 75 వ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ ఆధ్వర్యంలో శనివారం కాజీపేట నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు అజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగుర వేసి మన జాతీయవాదాన్ని తెలిపాలని అన్నారు. ప్రతి ఇంటి పై జాతీయ జెండాను పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు దేశిని సదానందం, కొండా జితేందర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు కల్లూరి పవన్, ఎరుకల దివాకర్, ఉపాధ్యక్షుడు అడ్లురు గౌతమ్, గందెసరి శ్రీకాంత్, హరీష్, దేవరాజ్, నిఖిల్ చోప్రా, నాగమల్లి సంతోష్, కార్యదర్శులు మంతుర్తి శ్రీకాంత్, సుధీర్, పరకాల నియోజకవర్గం కన్వీనర్ బాలాజీ, సిద్ధూ, డివిజన్ నాయకులు క్రాంతి, ఓజ్జా కుమార్, రవి తేజ, ఇనోష్ తిరుపతి, మండల అధ్యక్షుడు ప్రదీప్, బీజేపీ మండలాధ్యక్షుడు పృథ్వీ గౌడ్, గంగిడి శ్రీనివాస్, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాను నాయక్, బీజేపీ నాయకులు చాంద్ పాషా, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల ర్యాలీ

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** 75 వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా డోర్నకల్ పట్టణంలో నిర్వహించిన ఫ్రీడమ్ ర్యాలీలో ప్రజలు భారీగా పాల్గొన్నారు. శనివారం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణం నుంచి అమరవీరుల స్థూపం వరకు తహసీల్దార్ వివేక్, ఎంపీడీఓ అపర్ణ, సీఐ వెంకటరత్నం, ఎంపీఓ మున్వర్ బేగ్, ఎస్ఐ రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఏపీఓ శంకర్, కౌన్సిల్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, పట్టణ ప్రజలు, విద్యార్థులు, యువకులు ఫ్రీడమ్ ర్యాలీలో పాల్గొన్నారు.

## చల్లా ధర్మారెడ్డి వజ్రోత్సవ ర్యాలీ

**వరంగల్ వాయిస్, పరకాల :** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు పురస్కరించుకొని పరకాల పట్టణంలో డిపో దగ్గర నుంచి మెయిన్ రోడ్డు మీదుగా బస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ సామాజిక వర్గాలతో కలిసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వజ్రోత్సవ ర్యాలీ నిర్వహించారు. వారితో పాటు ఏసీపీ శివరామయ్య, సీఐ కిషన్, ఎస్సైలు మున్సిపల్ చైర్మన్, సోదా అనిత రామకృష్ణ, ఎంపీపీ స్వర్ణలత, మండల అధ్యక్షుడు మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్ల లింగమూర్తి, కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీనివాస్, జడ్పీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** భారత వజ్రోత్సవ వేడుకలో భాగంగా పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీజేవైఎం అధ్యక్షుడు గొల్లపెల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం బైక్ ర్యాలీని మండల బీజేపీ పార్టీ కార్యాలయం నుంచి పలు పాఠశాలల విద్యార్థులతో ర్యాలీని కల్లెడ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇంఛార్జ్ బన్న ప్రభాకర్ హాజరై మాట్లాడారు. ఎందరో మహానుభావులు స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టారని అన్నారు. 75 సంవత్సరాలు పురస్కరించుకొని ప్రతి పౌరుడు దేశ భక్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేవైఎం అధ్యక్షుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మువ్వన్నెల జెండాను ప్రతి ఇంటిపై ఎగురవెయ్యాలని అన్నారు. వజ్రోత్సవ వేడుకలో భాగంగా చేపట్టిన వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు తౌడోజు శ్రవణ్, సుధాకర్, దేవేందర్, వినోద్, నవీన్, యాకయ్య, నర్సయ్య, చంద్రయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్

**వరంగల్ వాయిస్, పరకాల :** స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా కేసీఆర్ పిలుపు మేరకు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం పరకాల మున్సిపాలిటీ 20వ వార్డులో జాతీయ జెండాలు ప్రతి ఇంటికి పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి తిరంగ జెండాలను పంపిణీ చేసి సగర్వంగా అన్ని ఇండ్లపై ఎగురవేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దీనిలో ప్రజలందరూ భాగస్వాములై జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవలని అన్నారు. డిపో నుంచి ఫ్రీడం ర్యాలీ కాలేజ్ గ్రౌండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి బొచ్చు జెమిని, వార్డు అధ్యక్షుడు బొచ్చు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, ఉపాధ్యక్షుడు తులసీ, యూత్ నాయకులు ఆశిష్, తిరుపతి, ఆర్ పీ సుజాత, నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాశిబుగ్గలో భారత్ వజ్రోత్సవ వేడుకలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ 19వ డివిజన్ లో 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు సందర్భంగా 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ మహానగర పాలక సంస్థ కార్మికులతో ఫ్రీడం రైడ్ కాశిబుగ్గ చౌరస్తా నుంచి కాశిబుగ్గ శివాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ ఆరుకుల మోహన్, ఆర్పీలు సఫియా, కళ్యాణి, రాధిక, తెరాస నాయకులు పద్మ గంగాధర్, వేముల నాగరాజు, గణిపాక సుధాకర్, మర్రి చందర్, దేవర ప్రసాద్, చింత మధు, క్యాతం రంజిత్, చేలువేరు పవన్, ములుక సురేష్, రామ శివ, బానోతు కిరణ్ నాయక్, ఎదులాపురం బ్రహ్మచారి, తోట బాలరాజు, మున్సిపల్ సిబ్బంది తదితర నాయకులు పాల్గొన్నారు.



















# పంద్రాగస్టు ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పంద్రాగస్టు ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె. శశాంక ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి శనివారం స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియం లో చేస్తున్న పంద్రాగస్టు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 15న రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఎన్.టి.ఆర్. స్టేడియంలో ఉదయం 10.30 గంటలకు జాతీయ పతావిష్కరణ చేయనున్నారు అని, ఈ సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా చేసి కార్యక్రమానికి విచ్చేసిన వారందరికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, వీఐపీ, స్వాతంత్ర్య సమరయోధులకు గ్యాలరీ, ప్రెస్, అవార్డ్ తీసుకొను వారికి ప్రత్యేకంగా ఒక గ్యాలరీ ఏర్పాటు చేయాలని, ప్రజలు, విద్యార్థులు కూర్చునే విధంగా సరిపడ సౌకర్యాలు గ్యాలరీలో కల్పించాలని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సౌకర్యార్థం స్టేజ్ కు ఎదురుగా ఫోటోలు, వీడియోలు తీసుకునే విధంగా అనువైన ఏర్పాట్లు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ సందర్భంగా దుమ్ము లేవకుండా, కాళ్లు కాలకుండా మ్యాట్ వేయాలని, అవసరం మేరకు బారికేడ్లను ఏర్పాటు చేయాలని, పోలీసు గౌరవ వందనం, కవాతు ప్రదర్శన, శకటాల ప్రదర్శన, స్టాల్ ల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇంటింటా ఇన్నివేటర్ కు రెండు స్టాల్ లను ఏర్పాటు చేయాలని, తాగునీరు, స్నాక్స్ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్పీ యోగేష్ గౌతం, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆర్డీవో కొమురయ్య, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ టి.సుధాకర్, ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, మునిసిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, తహసీల్దార్ నాగభవాని, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యోద్యమ చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలి



**వరంగల్ వాయిస్, సుబేదారి :** భారతదేశ స్వాతంత్రోద్యమ చరిత్రను నేటి యువతరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. శనివారం భారత స్వాతంత్ర వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా కళాశాల భవనం పై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగ ఫలితం దేశ స్వాతంత్రమని, స్వాతంత్రోద్యమ చరిత్ర నేటి యువతరానికి తెలియదని కాబట్టి చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జాతీయోద్యమం సాగిన ఘట్టాలు నేటి యువతరం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్టర్ కిష్టయ్య అధ్యాపకులు ఎన్సీసీ ,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశ స్వాతంత్ర్యం : నెహ్రూ నాయక్

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి భారతదేశానికి స్వాతంత్ర్య లభించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాలోతు నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో ఆజాదీ కా గౌరవ యాత్ర చేపట్టారు. శనివారం డోర్నకల్, కురవి మండలాల్లోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. భారతదేశాన్ని దోచుకుతింటున్న తెల్ల దొరలను దేశం నుంచి తరలించి భారతదేశానికి స్వాతంత్ర్యం అందించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వజ్రోత్సవ వేడుకలకు పిలుపునివ్వగా వెంటనే కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ, టీపీసీసీ వజ్రోత్సవాలు కాదు ప్రజల కష్ట, సుఖాలను తెలుసుకోవాలని, సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ఆజాదీ కా గౌరవ యాత్రకు పిలుపునిచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల డీవై గిరి, లాలు నాయక్, శ్రీనివాస్ నాయక్, అనంతుల ఉపేందర్, హరికృష్ణ, దేవ్ సింగ్, ఖాదర్, ప్రవీణ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.





### ఇనగాల ఆజాదీ కా గౌరవ్ యాత్ర

**వరంగల్ వాయిస్, పరకాల :** ఆజాదీ కా గౌరవ్ యాత్రను పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఇనగాల వెంకట్రాం రెడ్డి చేపట్టారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, వరంగల్ హనుమకొండ జిల్లాల మహిళ అధ్యక్షురాలు కర్ణకంటి పార్వతమ్మ, బంక సరళ, ఎస్సీ విభాగపు జిల్లా చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆజాదీ కా గౌరవ్ యాత్ర పేరిట ఏఐసీసీ ఆదేశాల మేరకు శనివారం దామెర, ఆత్మకూరు మండలాలలోని ఒగ్లాపూర్ సెంటర్ నుంచి పాదయాత్ర ప్రారంభించి ఊరుగొండ, గుడెప్పాడు, ఆత్మకూరు గ్రామాల మీదుగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తూ పాదయాత్ర వేశారు.

# ఘనంగా వజ్రోత్సవ తిరంగా ర్యాలీ

### మడికొండలో ఫ్రీడమ్ రన్..

**వరంగల్ వాయిస్, కాజీపేట :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ మడికొండ పరిధిలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా డివిజన్ అధ్యక్షుడు బోల్లికొండ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ ఫ్రీడమ్ రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మడికొండ సబ్ ఇన్స్పెక్టర్ దివ్య, డివిజన్ నోడల్ ఆఫీసర్ పాక వెంకటేశ్వర్లు, రాష్ట్ర హౌస్ ఫెడ్ డైరెక్టర్ తక్కెళ్లపల్లి రాంగోపాల్ రావ్, కుందూరు రాజేష్ రెడ్డి, నర్మెట భిక్షపతి, గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర రాజన్ బాబు, ఈదురు అనిల్ కుమార్, బుర్ర రాజేందర్ గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు నామిని రామ్మోహన్, జంబవ సంఘం అధ్యక్షుడు రాసమళ్ల వెంకటస్వామి, వస్కుల దేవేందర్, పల్లపు కుమార్ రాజ్, పల్లపు రాజ్ కుమార్, గోపనబోయిన రాజ్, కడారి దేవయ్య, మహేందర్, మునిగాల జానీ, వస్కుల మురళి, జవాన్ మల్లయ్య, కోటి, మడికొండ పోలీస్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** 75 వ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం కట్రీయల గ్రామం నుంచి వర్ధన్నపేట అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు అజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండా ను ఎగుర వేసి మన జాతీయ వాదని తెలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడు చిటూరి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతి రెడ్డి, మహిళా మోర్చా అధికార ప్రతినిధి తక్కలపెల్లి శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు నాంపల్లి యాకయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి పిట్టల రాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జడ సతీష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పంజా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, కొండేటి సత్యం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి కృష్ణమూర్తి, ధోని సతీష్, యువమోర్చా నియోజకవర్గ కన్వీనర్ ఎలిషల రాకేష్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కిషన్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు కర్క సోమిరెడ్డి, శక్తి కేంద్ర ఇంఛార్జులు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పోచమ్మ మైదాన్ లో..

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోచమ్మ మైదాన్ నుంచి సీకేఎం కాలేజ్ వరకు నిర్వహించిన " ఫ్రీడం రన్ "లో టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్, కార్యదర్శి గాజ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, గద్దెల రాజు, సహాయ కార్యదర్శులు చందర్, సుభాష్, సిటీ అధ్యక్షుడు వెలిశాల రాజు, ఎంజీఎం యూనిట్ కార్యదర్శి రవీందర్, నర్సంపేట కార్యదర్శి సత్యనారాయణ, వర్ధన్నపేట కార్యదర్శి సాయి, వివిధ డిపార్ట్ మెంట్ ఫోరం నాయకులు, పెన్షనర్లు, అంగన్వాడీ టీచర్లు, కాంటాక్ట్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు శేకేసి రాజేష్, చిరంజీవి, నాగేశ్వరరావు, మురళి, గంగాధర్, సతీష్, రమేష్, యాసిన్, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నాయకులు మల్లేశం, ప్రసాద్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

### కాజీపేటలో వజ్రోత్సవ భారీ ర్యాలీ..

**వరంగల్ వాయిస్, కాజీపేట :** హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 62వ డివిజన్ కాజీపేట చౌరస్తా నుంచి మూడు సింహాల వరకు 75వ స్వాతంత్ర్య వారోత్సవాలలో భాగంగా స్కూల్ పిల్లలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రెపరెపలాడే మూడు రంగుల జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ రవీందర్, 62వ డివిజన్ అధ్యక్షుడు మహీమూద్, బొంద్యాల్, యాసిన్, చిన్న, దాస్, శీను, రవి, విజయ్, అక్షయ్, ఆర్ పీలు సంభలక్ష్మి, నాగలత, సరిత, శ్రీదేవి, భాగ్యలత, దివ్య, రమాదేవి, జవాన్లు సుశీల్, దేవయ్య, రవీందర్, రాహుల్, మున్సిపాలిటీ సిబ్బంది, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.










వరంగల్ వాయిస్ Evening Daily
శనివారం 13, ఆగష్టు 2022
www.warangalvoice.net

# ఊరు, వాడా స్వాతంత్ర్య వజ్రోత్సవ తిరంగా ర్యాలీ

**వరంగల్ వాయిస్, కాజీపేట :** 75వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు పురస్కరించుకొని 63 డివిజన్ లో కాజీపేట సెయింట్ జాన్స్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయశ్రీరజాలి ర్యాలీలో పాల్గొని విద్యార్థులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ రామన్న, మున్సిపల్ జవాన్లు రవీందర్, అనిల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**రేగొండలో..**

**వరంగల్ వాయిస్, రేగొండ :** 75వ స్వాతంత్ర్య భారత వత్రోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో ఫ్రీడం రన్ ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ రన్ లో రేగొండ మండల ఎస్ఐ ననిగంటీ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ పున్నం లక్ష్మిరవి, జడ్పీటీసీ సాయిని విజయ ముత్యంతో పాటు ఎంపీడీఓ సురేందర్, ఇతర ప్రజాప్రతినిధులు కలిసి జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, ప్రజలు కలిసి జాతీయ జెండాను చేత పట్టుకొని భోలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ఫ్రీడం రన్లో ముందుకు సాగారు. రేగొండ ప్రభుత్వ హైస్కూల్ నుంచిప్రారంభమైన ఫ్రీడం రన్ రేగొండ పెద్ద బస్టాండు రహదారి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో రేగొండ గ్రామ సర్పంచ్ ఏడునుతుల నిషిధర్ రెడ్డి, ఎంపీటీసీ మైసా సుమలత భిక్షపతి, గ్రామ ఉప సర్పంచ్ గండి తిరుపతి గౌడ్, సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సబ్ ఇన్ స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, పంచాయితీల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, ఐకేపీ సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**హనుమకొండలో..**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశాల మేరకు శనివారం కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో 50 మంది యువతతో హెల్మెట్ ర్యాలీని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి వరంగల్ పోలీస్ కమిషనర్ ఆఫీస్ వరకు ప్రారంభించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ ఆఫీస్ నుంచి జేఎన్ఎస్ గ్రౌండ్ వరకు నిర్వహించే ఫ్రీడం రన్ ర్యాలీలో కాజిపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ, ఎస్సై హమీద్, సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లా కోర్ట్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి జి.వి.మహేష్ నాథ్ అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వరంగల్ జిల్లా కోర్టు నుంచి కాళోజీ సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి హాజరై జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగాను విజయవంతం చేయాలని ర్యాలీలో పాల్గొన్న సుమారు మూడు వందల మందికి జాతీయ జెండాను ఉచితంగా అందించారు. ఈ ర్యాలీలో వరంగల్, హనుమకొండ జిల్లాల కోర్టు న్యాయమూర్తులు, వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలుకుర్తి. ఆనందమోహన్, జనరల్ సెక్రెటరీ గునిగంటి శ్రీనివాస్ గౌడ్, న్యాయ సేవా అధికార సంస్థ, వరంగల్ మెంబర్ ఈ.వి.శ్రీనివాస్ రావు, పశుపతి ఈశ్వర్ నాథ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయశాఖ విద్యార్థులు, లష్కర్ బజార్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.










# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లను విధుల్లోకి తీసుకున్న సందర్భంగా పర్వతగిరి మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన ప్రకటన ఆధారంగా మళ్లీ ఫీల్డ్ అసిస్టెంట్లను వీధుల్లోకి తీసుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గత 30 నెలలుగా విధులకు దూరమై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎఫ్ఏలను విధుల్లోకి తీసుకొన్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు లావుడియా శంకర్, యుగంధర్, స్వామి, రాజు, దేవేందర్, రజిత, యాకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి బైక్ అప్పగించిన పోలీసులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వినోద్ అనే వ్యక్తి అతని కుటుంబంతో శనివారం నగరానికి షాపింగ్ కోసం వచ్చి అతని గ్లామర్ బైకును హనుమకొండ చౌరస్తాలోని టైటాన్ వాచ్ షాపు ఎదురుగా బండిని పార్క్ చేసి వాచ్ కొనేందుకు షాప్ లోకి వెళ్లి తిరిగి వచ్చి చూసే సరికి బైకు కనిపించలేదు. వెంటనే హనుమకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ జీ ఆదేశాల మేరకు హనుమకొండ క్రైమ్ పోలీసులు వెంటనే సీసీ కెమెరాల ఆధారంగా అతని బైకును గుర్తించి 10 నిమిషాలలో వెతికి అతనికి అప్పగించారు. ఈ సందర్భంగా వినోద్ హర్షం వ్యక్తం చేసిన హనుమకొండ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# బొగ్గుల వాగు ప్రాజెక్టు శివారులో ట్రాప్ కెమెరాల ఏర్పాటు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని ఎడ్లపల్లి, రుద్రారం గ్రామ శివారు అటవీ ప్రాంతంలోని బొగ్గుల వాగు ప్రాజెక్ట్ పరిసరాల్లో శనివారం అటవీ అధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. మండలంలోని పులి సంచారం నిజమే అని, మండలంలోని ఎడ్లపల్లి, రుద్రారం శివారు బొగ్గుల వాగు ప్రాజెక్టు అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తుందని, రుద్రారం గ్రామానికి చెందిన గేదెలపై దాడి చేసి చంపిన మాట నిజమే అని పులి సంచారం నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# అవయవదానంపై పలువురికి అవగాహన



**వరంగల్ వాయిస్, కాజీపేట :** మడికొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ శనివారం అవయవ దాన దినోత్సవం సందర్భంగా పలువురికి అవయవ దానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ జయరాజ్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అవయవ దానం చాలా గొప్పదని అన్నారు. ఇప్పటి వరకు వివిధ కారణాలవల్ల చనిపోయిన 30 మంది కళ్లను వారి కుటుంబ సభ్యులను ఒప్పించి దానం చేయడానికి సహకరించారన్నారు. ఈ నేత్రదానం వలన పలువురి జీవితాలలో సంతోషం నింపిన వాళ్లమవుతామని సమాజం పట్ల ప్రతి ఒక్కరూ అవయవ దానంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

# బీజేపీ రిలే నిరాహార దీక్ష




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కరీమాబాద్ కల్వర్టు అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని బీజేపీ తూర్పు నియోజకవర్గ ఇంఛార్జ్ కుసుమ సతీష్ ఆధ్వర్యంలో 3వరోజు రిలే నిరాహార దీక్ష కొనసాగింది కుసుమ సతీష్, కొంక భాస్కర్, మాచర్ల చిన్నారావు, మాచర్ల రవీందర్, చిలువేరి రాజేందర్, పులిచెరు వసంత్, జిలకర వీరస్వామి, బోనె రాజయ్య, పుప్పల శ్రీనివాస్, గోనె రాజయ్య, ఈరోజు దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సీనియర్ నాయకులు పూజారి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ ప్రాంత అభివృద్ధి వెనుకబాటుతనానికి మేయర్, ఎమ్మెల్యే, కార్పొరేటర్లే కారణమని అన్నారు. ప్రజలు విశ్వాసంతో ఓటు వేస్తే సాకరాశి కుంటలో ముంచారని అన్నారు. అనంతరం వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ నగర అభివృద్ధిపై దృష్టి లేని నాయకులు ప్రాంతాభివృద్ధిపై దృష్టి సాధిస్తారని ఆశించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, ఎరుకల రఘునారెడ్డి, కాసు శిల్ప, కనుకుంట్ల రంజిత్, ఉపాధ్యక్షుడు పైర్ల ఆనంద్, గడల కుమార్, టేకుమట్ల రేణుక, కార్యదర్శులు బైరి శ్యాంసుందర్, గంట రవికుమార్, అచ్చ విద్యాసాగర్, మాచర్ల దీన్ దయాల్, మండల భూపాల్, శెట్టి భాస్కర్, వనం కార్తీక్, ఆడపు వెంకటేష్, కోట సతీష్, ఓంకార్, ఓం ప్రకాష్, కులారియా, మహిళా మోర్చా నాయకులు బండారు కళ్యాణి, బండి సుజాత, బలభద్ర సరిత, సింగారపు సుజాత, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజా సంకల్పం మీద ఈ నాలాను వెంటనే కూడిపి వేయాలని ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# గోపా ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, బయ్యారం:** మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో గోపా (గౌడ ఆఫీషల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్) గౌడ సంఘం ఆధ్వర్యంలో కత్తి సారయ్య గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా బాధ్యులు మాట్లాడుతూ గౌడ కులుస్తుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న ఒక సామాన్య గౌడ కులంలో పుట్టి ఆనాడు రాజుల కాలంలో తాటి చెట్టుపై పన్ను విధిస్తే, తనకంటూ ఒక ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసుకొని పన్నులకు వ్యతిరేకంగా పోరాడి, గోల్కొండ కోటను ఆక్రమించుకొని బహుజనుల పౌరుషాన్ని, పోరాట పటిమను ప్రపంచానికి తెలియజేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా మన హక్కుల కోసం, ఆశయాల కోసం కలిసికట్టుగా ముందుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, చీకటి శ్రీనివాస్ గౌడ్, సమ్మెట వెంకన్న గౌడ్, ముక్తీశ్వర్ గౌడ్, ఉపేందర్ గౌడ్, రమేష్ గౌడ్, సదానందం గౌడ్, గౌడ కుల పెద్దలు బస్వ శ్రీను గౌడ్, వెంకన్న గౌడ్, విశ్వనాదం గౌడ్, వినయ్ గౌడ్, పూర్ణయ్య గౌడ్, నర్సయ్య గౌడ్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణ పునప్రతిష్ఠాపన



**వరంగల్ వాయిస్, కాజీపేట :** మడికొండ గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ పున ప్రతిష్ఠ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డిఫరెంట్ లైన్‌లో...

## ప్రతిభ చాటిన దర్శకుడు చందు మొండేటి

ఎనిమిదేళ్ల కిందట యువ కథానాయకుడు నిఖిల్ సిద్దార్థ.. కొత్త దర్శకుడు చందూ మొండేటి కాంబినేషన్లో వచ్చిన 'కార్తికేయ' చిత్రానికి సీక్వెల్ ఉంటుందని అప్పుడే సంకేతాలు ఇచ్చారు. ఎట్టకేలకు 'కార్తికేయ-2'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కార్తికేయ (నిఖిల్ సిద్దార్థ) ఎంబీబీఎస్ పూర్తి చేసి ఓ హాస్పిటల్లో ప్రాక్టీస్ చేస్తుంటాడు. ప్రతి విషయాన్నీ శాస్త్రీయ దృక్పథంతో చూసే అతను.. మూఢ నమ్మకాలను తీవ్రంగా వ్యతిరేకిస్తుంటాడు. ఐతే తన తల్లి కోరిక మేరకు ఒక మొక్కు తీర్చుకోవడానికి ఆమెతో కలిసి ద్వారకకు వెళ్తాడు. అక్కడ అతడికి కొన్ని అనూహ్య పరిణామాలు ఎదురవుతాయి. ఒక ఆర్కియాలజిస్ట్ తనకో బాధ్యతను అప్పగించి ప్రాణాలు కోల్పోతాడు. అతణ్ని హత్య చేసిన నేరం కార్తికేయ మీద మోపి పోలీసులు అతడి వెంట పడతారు. వారి నుంచి తప్పించుకుని ఒక లక్ష్యం కోసం కార్తికేయ తన ప్రయాణాన్ని మొదలుపెడతాడు. ఆ లక్ష్యం ఏంటి.. దాన్ని అతను చేరుకున్నాడా లేదా అన్నది మిగతా కథ. 'కార్తికేయ' స్థాయిలో ఇది ప్రేక్షకులను ఉత్కంఠతో ఊపేయక పోయినా.. ఆద్యంతం ఎంగేజ్ చేస్తూ కొంచెం భిన్నమైన.. సంతృప్తికర సినిమా చూసిన ఫీలింగ్ మాత్రం కలిగిస్తుంది. హీరో ఏమో కళ్లతో చూసేది తప్ప ఏదీ నమ్మని ఒక యంగ్ డాక్టర్.. కథేమో దేవుడు-గుడి చుట్టూ తిరుగుతుంది. 'కార్తికేయ' యునీక్ గా అనిపించి ప్రేక్షకులను దృష్టిని ఆకర్షించడానికి ఈ కాన్ఫ్లిక్టే ప్రధాన కారణం. సుబ్రహ్మణ్యపురం నుంచి కథను ద్వారకకు తీసుకెళ్లాడు. 'కార్తికేయ'లో ఒక ఊరిలో జరిగే వింత ఘటనల తాలూకు మిస్టరీని ఛేదించే హీరో.. ఈసారి ఒక లక్ష్యంతో ప్రయాణం చేస్తాడు. ఈ ప్రయాణంలో అతడికి ఎదురయ్యే అనుభవాల సమాహారమే సినిమా. 'కార్తికేయ' కథలో ఉన్న మిస్టరీ వల్ల.. దాన్ని ఛేదించే క్రమంలో వచ్చే సన్నివేశాలు చాలా థ్రిల్లింగ్ గా అనిపిస్తాయి. సస్పెన్స్ ఫ్యాక్టర్ ప్రేక్షకులను ఆద్యంతం ఉత్కంఠకు గురి చేస్తుంది. 'కార్తికేయ-2'లో ఆ తరహా థ్రిల్స్ మిస్సవడం మైనస్. అలా అని ఇది బోరింగ్ గా అయితే అనిపించదు. ఎప్పటికప్పుడు కథ కొత్త మలుపులు తిరుగుతూ.. కొత్త కొత్త పాత్రలు రంగంలోకి దిగుతూ.. తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రథమార్ధంలో కొంచెం ఒడుదొడుకులతో సాగే 'కార్తికేయ-2' ఇంటర్వెల్ బ్యాంగ్ దగ్గర ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తుంది. ద్వితీయార్ధంలో చాలా వరకు కథ ఆసక్తికరంగానే సాగుతుంది. కడియానికి సంబంధించి క్లూస్ ఒక్కోటి కనిపెడుతూ.. చివరగా దాన్ని సాధించే వరకు సాగే ప్రయాణంలో వచ్చే ఎపిసోడ్లు ఆకట్టుకుంటాయి. అనుపమ్ ఖేర్ పాత్ర కనిపించేది కాసేపే అయినా.. ఆయన సినిమాకు చేకూర్చాల్సిన ప్రయోజనం చేకూర్చాడు. శ్రీకృష్ణుడు కేవలం దేవుడు కాదు అంతకుమించి అంటూ ఆయన గొప్పదనాన్ని అనుపమ్ పాత్రతో చెప్పించిన విధానం సినిమాకే హైలైట్ గా నిలుస్తుంది. 'కార్తికేయ' సూపర్ సక్సెస్ తర్వాత ఆ పాత్రను మరోసారి చేస్తుండటంతో నిఖిల్ లో ఆత్మవిశ్వాసం పెరిగింది. అది పాత్రలో ప్రతిఫలించింది. ఆద్యంతం మంచి ఎనర్జీతో నిఖిల్ ఆకట్టుకున్నాడు. స్వాతి పాత్రలో అనుపమ పరమేశ్వరన్ కూడా బాగానే చేసింది. ఐతే ఆమె హీరోయిన్ లాగా కాకుండా సినిమాలో ఒక పాత్రధారిలానే కనిపిస్తుంది. శ్రీనివాసరెడ్డి కీలక పాత్రలో రాణించాడు. విలన్ పాత్ర చేసిన ఆదిత్య మేనన్ జస్ట్ ఓకే అనిపించాడు. ఆయన పాత్ర అనుకున్నంత స్థాయిలో లేదు. హీరో తల్లి పాత్రలో తులసి తనకు అలవాటైన రీతిలో నటించింది. చందూ మొండేటి రచయితగా.. దర్శకుడిగా మళ్లీ ఈ చిత్రంతో ఫామ్ అందుకున్నాడు. పురాణాలతో ముడిపెట్టి ఈ కథను అల్లుకున్న తీరు మెప్పిస్తుంది. 'కార్తికేయ'లో మాదిరే దైవత్వం.. శాస్త్రీయ దృక్పథం అనే రెండు విరుద్ధమైన అంశాలను సమతూకంతో చర్చించిన విధానం ఆకట్టుకుంటుంది. స్క్రీన్ ప్లే కొంచెం ఎగుడుదిగుడుగా సాగినప్పటికీ.. ప్రేక్షకులను అతను చాలా వరకు ఎంగేజ్ చేశాడు.



## సెప్టెంబర్23న అల్లూరి



యంగ్ హీరో శ్రీ విష్ణు నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'అల్లూరి' సినిమా విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించింది. టాలీవుడ్‌లో ఉన్న యంగ్ హీరోలలో కంప్లీట్ డిఫరెంట్ జోనర్‌లో సినిమాలు చేస్తూ తనకంటూ ఓ మార్కెట్ సంపాదించుకున్నారు శ్రీ విష్ణు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే కథ, కథనం ఉన్న చిత్రాలు ఈ హీరోకి మంచి క్రేజ్ తీసుకువచ్చి పెట్టాయి. బాక్సాఫీస్ వద్ద వసూళ్ళ పరంగా మినిమం గ్యారెంటీ హీరో అని ఇండస్ట్రీ వర్గాలలో పేరు తెచ్చుకున్నారు. ఆయన ఇప్పుడు మరో విభిన్న కథా చిత్రం అల్లూరితో రాబోతున్నారు. ఈ చిత్రానికి ప్రదీప్ వర్మ దర్శకత్వం వహిస్తుండగా, బెక్కెం బబిత సమర్పణలో లక్కీ మీడియా పతాకంపై బెక్కెం వేణుగోపాల్ నిర్మిస్తున్నారు. ఇందులో శ్రీవిష్ణు నిజాయతీగల పోలీసు అల్లూరి సీతారామరాజుగా కనిపించనున్నారు. నిజాయితీకి మారు పేరు అనేది చిత్రం ట్యాగ్ లైన్. ఇప్పటికే, ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రచారం చిత్రాలు సినిమాపై బాగానే అంచనాలను పెంచాయి. క ఈ సినిమా టీజర్ చూస్తే యాక్షన్ ఎంటర్ టైనర్‌గా 'అల్లూరి' రాబోతుందని అర్ధమవుతోంది. గతంలో ఎప్పుడూ శ్రీ విష్ణు ఇలాంటి పాత్రలో కనిపించలేదు. 'అల్లూరి'లో మాత్రం శ్రీ విష్ణు కంప్లీట్ మాస్ హీరోగా అలరించబోతున్నారు. అయితే, తాజాగా చిత్రబృందం సినిమా విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీని సెప్టెంబర్ 23న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ పోస్టర్‌ను వదిలారు. ఇందులో విష్ణు సరసన కయ్యదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుంది. సుమన్ కీలక పాత్రలో కనిపించనున్నారు.



## విజయ్‌తో డేటింగా.. అబ్బే అదేం లేదు

గీత గోవిందం' సినిమా సమయం నుంచి విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా డేటింగ్‌లో ఉన్నారని గాసిప్పులు వినిపిస్తూనే ఉన్నాయి. మధ్యలో విజయ్ దీనిపై క్లారిటీ ఇచ్చాడు. 'చిల్ బ్రో... మేమిద్దం మంచి స్నేహితులం అంతే' అంటూ సమాధానమిచ్చాడు. రష్మిక కూడా అలాంటి జవాబే ఇచ్చారు. అయినప్పటికీ వీరిద్దరిపై వచ్చిన రూమర్స్‌కు అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా మరోసారి ఈ గాసిప్ వైరల్ అవుతోంది. అయితే దీనిపై రష్మిక మరోసారి ఘాటుగా స్పందించారు. నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'సెలబ్రిటీల వ్యక్తిగత విషయాలు తెలుసుకోవాలనే సరదా ఉండడం సహజం. కానీ మీడియా ముందుకు వచ్చిన ప్రతిసారీ అవే ప్రశ్నలు అడుగడం ఇబ్బందిగా అనిపిస్తుంది. ప్రస్తుతం నేను ఐదు సినిమాలు చేస్తున్నా. వాటి గురించి అడిగితే ఎంత సేపు అయినా మాట్లాడతా. కానీ లేని దాని గురించి నన్ను ఏం మాట్లాడమంటారు? నా ప్రేమ, పెళ్లి విషయాల్లో వచ్చే గాసిప్పులను అసలు నమ్మొద్దు. అలాంటిది ఏమన్నా ఉంటే నేనే చెబుతాను. అప్పటి వరకూ ఏ నిర్ణయానికి రావొద్దు. అలాంటి వార్తలను నమ్మవద్దు' అని సెలవిచ్చారు నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.



# ధీరవనిత శ్రీదేవసేన

ధీరవనితగా పేరుగడించిన సీనియర్ ఐఏఎస్ అధికారి.. పాఠశాల విద్యా రాష్ట్ర సంచాలకులు **అల్లమరాజు శ్రీదేవసేన** ముఖం ఎప్పుడూ ప్రకాశిస్తూనే ఉంటుంది. రాష్ట్ర స్థాయి డైరెక్టర్‌గా పని చేస్తుండడం వల్ల వచ్చిన వెలుగు కాదది. పని తనంతో పాటు, వ్యక్తిత్వంతో.. తనకుతానే తీర్చిదిద్దుకున్న పరిపాలనాదక్షురాలామె. రెండున్నర దశాబ్దాలుగా ఏ హోదాలో పనిచేసినా ఎప్పుడు నిలకడగా ఉంటూ, సంతృప్తిగా పనులు చేయగలుగుతున్నారంటే ఆమె మనోబలం ఏ పాటిదో అర్థమవుతుంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారు ఎంతటివారైనా సరే ఆమె సహించరు. శ్రీదేవసేన ప్రసంగం విన్నా.. ఆమె అడ్మినిస్ట్రేషన్ చూసినా మనకు అదే అనుభూతి కలుగుతుంది. ముఖ్యంగా ఆమె మాటలు గలగల పారే సెలయేరులా ఉంటాయి. ఆమె నిర్వహించే సమీక్షలు.. సమావేశాలు.. అభివృద్ధి పనులు ప్రగతికి నిర్దేశనం చేస్తాయి.

- గడ్డం కేశవమూర్తి









## బాల్యం.. విద్యాభ్యాసం...

హైదరాబాద్ లో 1970 జూన్ 12న సముద్రాల ఉమాదేవి-సత్యనారాయణమూర్తి దంపతులకు శ్రీదేవసేన జన్మించారు. వీరి తండ్రి ఉస్మానియా యూనివర్సిటీలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ డైరెక్టర్‌తోపాటు, పలు హోదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందారు. హైదరాబాద్ లో చార్టెడ్ అకౌంటెంట్ గా పని చేస్తున్న అల్లమరాజు భానుప్రకాశ్ ను శ్రీదేవసేన వివాహం చేసుకున్నారు. పిల్లలు సాయికీర్తన న్యాయశాస్త్రం చదువుతుండగా, సాయిఅర్జున్ ఇంటర్మీడియట్ చేస్తున్నారు. సోదరి శ్రీవల్లి అమెరికాలో స్థిరపడగా, తమ్ముడు శ్రీరాం కుమార్ ప్రైవేట్ సంస్థలో సీనియర్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ ఇంగ్లీష్ లిటరేచర్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసిన శ్రీ దేవసేన 1996లో గ్రూప్-1కు ఎంపికయ్యారు. విద్యార్థి దశలో పలు బంగారు పతకాలు సాధించిన ఆమె అత్త,మామలు అల్లమరాజు విశాలాక్షి - మల్లికార్జునరావు, పెద్దమ్మ, పెద్దనాన్న సముద్రాల ఆదిలక్ష్మి-కృష్ణమూర్తి ప్రోత్సాహంతో లక్ష్యాన్ని సాధించారు.

## ఉద్యోగ ప్రస్థానం..

1998 జనవరి 21న ప్రభుత్వ సర్వీసులో చేరిన ఆమె తొలుత హైదరాబాద్ ఆర్డీవోగా పని చేశారు. ఆ తర్వాత ఎంప్లాయిమెంట్ జనరేషన్ సీఈవోగా, ఏపీ డైయిరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఈడీగా, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ గా సేవలు అందించారు. అనంతరం పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) డైరెక్టర్‌గా, ట్రైబల్ వెల్ఫేర్ శాఖలో గురుకులాల సంక్షేమం సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. ఏపీయూఎస్ పీ డైరెక్టర్‌గా పని చేస్తున్న సమయంలో ఆమెకు ఐఏఎస్ హోదా లభించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎక్స్‌పెండీచర్ మానిటరింగ్ అధికారిగా, ఆ తర్వాత 2016 అక్టోబర్ 10 వరకు కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా శ్రీదేవసేన విధులు నిర్వర్తించారు. రెండున్నర దశాబ్దాల క్రితం ప్రభుత్వ సర్వీసులో చేరిన ఆమె ఎక్కడా రాజీపడని ధోరణితో ప్రజలకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలిగించే కార్యక్రమాలు, సంస్కరణలు అమలు చేశారు. హైదరాబాద్ ఆర్డీవోగా పనిచేసిన సమయంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను పరిరక్షించారు. ఏపీ డైయిరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఈడీగా, తెలంగాణలో పాడిపరిశ్రమాభివృద్ధికి విశేష కృషి చేశారు. 2014లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ లో పనిచేసిన సందర్భంలో పెయిడ్ న్యూస్ ఆర్టికల్స్ ప్రచారంపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ పెయిడ్ న్యూస్ ప్రచారంపై చేపట్టిన చర్యలు జాతీయ స్థాయిలో ప్రశంసలందుకున్నాయి. శ్రీదేవసేన చేపట్టిన సంస్కరణలు, సలహాలు, సూచనలు ఆసియాదేశాలు సైతం పరిగణనలోకి తీసుకున్నాయంటే ఆమె చేసిన కృషి ఏపాటిదో అర్థమవుతుంది. ప్రభుత్వ గురుకులాల్లో గిరిజన విద్యార్థులకు ఐఐటీలో శిక్షణ ఇప్పించడంతో పాటు, 'సెర్ప్' ఉద్యోగులకు హెల్త్ పాలసీని అమలు చేశారు. కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ పనులను వేగవంతం చేశారు.

## కలెక్టర్‌గా..

జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్తగా ఏర్పడిన 'జనగామ' జిల్లాకు తొలి కలెక్టర్‌గా సేవలందించారు. 2016 అక్టోబర్ 11 విజయదశమి పర్వదినం నుంచి 2018 జనవరి 3వరకు కలెక్టర్‌గా పనిచేశారు. జనగామ జిల్లా సత్వర ప్రగతికి బాటలు వేసిన ఆమె 'మన భూమి-మన రికార్డు', స్వచ్ఛభారత్, హరితహారం కార్యక్రమాలను విజయవంతం చేశారు. ముఖ్యంగా జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు కాల్వల భూసేకరణ పనులను వేగవంతం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూనే అందరి సహకారంతో ముందుకెళ్తున్నారు. ఆయా శాఖల నుంచి వచ్చే ఆదేశాలను ఎప్పటికప్పుడు అమలు చేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రొటోకాల్, భూసేకరణ, పౌరసరఫరాలు, రెవెన్యూ పనులను వేగవంతం చేశారు. వివిధ ప్రాజెక్టుల విషయంలో భూసేకరణ పనులను వేగవంతం చేసిన ఆమె హరితహారం విజయవంతానికి విశేష కృషి చేశారు. ఇంటికొక మొక్క నాటడం, ఇంకుడు గుంతలు, వెహికిల్ ట్రాకింగ్ సిస్టమ్, అధికారులు, సిబ్బందికి బయోమెట్రిక్ యంత్రాలను అమల్లోకి తెచ్చారు. రెండున్నర దశాబ్దాలుగా పలుశాఖల్లో పని చేసిన శ్రీదేవసేన 'జనగామ' ప్రాంతాన్ని ఉపాధికి కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో పని చేశారు. పాడి పరిశ్రమ అభివృద్ధి రంగంలో ఉపాధి మార్గాలు మరింత మెరుగుపరిచే దిశగా ఆమె ఆలోచన చేశారు. హరితహారంలో భాగంగా ఒకే రోజు కోటిన్నర విత్తన బంతుల (సీడ్ బాల్స్)ను తయారు చేయించి 10 వేల హెక్టార్ల భూమిలో వెదజల్లి రికార్డు సృష్టించారు. 2017 జనవరి 24న 13వేల 686 మంది విద్యార్థినులతో 'సంఘటిత సబల' ప్రదర్శన నిర్వహించి గిన్నీస్ బుక్ రికార్డును సొంతం చేసుకున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు కరాటేలో శిక్షణ ఇప్పించారు. 2018 జనవరి 8 నుంచి ఏడాదిపాటు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. అనంతరం 2020 ఫిబ్రవరి వరకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా సేవలందించారు.

## పాఠశాల విద్య డైరెక్టర్ గా..

2020 జులై 23 నుంచి పాఠశాల విద్యాశాఖ సంచాలకులుగా విధులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. సరికొత్తగా ఆలోచించడం.. క్లిష్టమైన పనిని కూడా సుసాధ్యం చేయడం మహిళల్లో ఉండే సహజసిద్ధమైన లక్షణాలు. సృజనాత్మకత వారి సొంతం. ఓర్పు, నేర్పు చాలామందిలో ఉన్నా కొందరు మాత్రమే వాటిని సరైన రీతిలో ఉపయోగించుకుంటారు. ఇదే తరహాలో శ్రీ దేవసేన వినూత్నంగా ఆలోచిస్తూ, పాఠశాల విద్యావ్యాప్తికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ముందుకెళ్తున్నారు. ఏ హోదాలో పనిచేసినా విధి నిర్వహణలో ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండే ఆమె అవినీతి, అక్రమాల నిరోధానికి రాజీపడని ధోరణితో వెళ్తున్నారు. ప్రజలు పోరాడి సాధించుకున్న 'తెలంగాణ' సర్వతోముఖాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలంటారు శ్రీదేవసేన. పేదలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించినప్పుడే ఎవరికైనా గుర్తింపు వస్తుందని మానవతా దృక్పథమే పరమావధిగా పని చేయాలంటారామె. విశ్వాసం, వికాసం ప్రాతిపదికన అభివృద్ధి దిశలో ముందడుగు వేయాలంటారు. ఆలోచనలు.. కార్యాచరణ స్వచ్ఛంగా ఉండాలని వాటిని పకడ్బందీగా అమలు చేసినప్పుడే 'స్వచ్ఛ' తెలంగాణ సాకారం అవుతుందంటారామె! ప్రభుత్వ పాఠశాలలలో బాలికలకు మార్షల్ ఆర్ట్స్, స్వీయరక్షణ శిక్షణ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించినందుకు 2017 ఆగస్టు 15న సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నుంచి శ్రీ దేవసేన 'ఎక్స్ లెన్స్' అవార్డును అందుకున్నారు. అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోదీ నుంచి ప్రశంసా పత్రం పొందారు.














# స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తిని తెలియచేయాలి

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ టౌన్:** భారత స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు తెలియచేయాలని, ఆనాటి ఉద్యమ నేపథ్యం భావి తరాలకు అర్థం చేయించాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుంచి జేఎన్ఎస్ వరకు నిర్వహించిన ఫ్రీడం ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు చోట్ల నిర్వహించిన ఫ్రీడం ర్యాలీలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 16న సామూహిక స్వాతంత్ర్య జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుదంపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు వజ్రోత్సవాలని విజయవంతం చేయాలన్నారు. గాంధీజీ ఆశయాలను మనమంతా ఆచరించాలి. ప్రజాస్వామ్యాన్ని పరిఢవిల్లేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన దేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా మనమంతా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, గ్రేటర్ కమిషనర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి పాల్గొన్నారు.








# రిటైర్డ్ ఎండోమెంట్ సూపరింటెండెంట్ పంతంగి సత్యనారాయణకు ఘన నివాళి

**వరంగల్ వాయిస్, వరంగల్ టౌన్:** వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన రిటైర్డ్ ఎండోమెంట్ సూపరింటెండెంట్ పంతంగి సత్యనారాయణ(79) శుక్రవారం సాయంత్రం మృతిచెందారు. సత్యనారాయణ 1943లో జన్మించారు. ఆయన దేవాదాయ శాఖలో వివిధ హోదాల్లో పనిచేశారు. ధర్మపురి, భద్రాచలం, కొమురవెల్లి, భద్రకాళి ఆలయాల్లో సేవలు అందించారు. ఆయనకు ఇద్దరు కుమారులు నరేశ్ కుమార్, మహేశ్ కుమార్, కుమార్తె మంజుల ఉన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ అల్లుడు, వరంగల్ వాయిస్ నెట్ వర్క్ ఇన్ చార్జి సామల సూర్య ప్రకాశ్ ను పలువురు పరామర్శించారు. వరంగల్ వాయిస్ పత్రిక ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, సిబ్బంది సత్యనారాయణ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేవాదాయ శాఖలో సత్యనారాయణ చేసిన సేవలు మరువలేనివని స్మరించుకున్నారు.





### నేత్రదానం.. మరో ఇద్దరికి వెలుగు

పంతంగి సత్యనారాయణ ఆశయం మేరకు ఆయన కుమారులు నరేశ్ కుమార్, మహేశ్ కుమార్, సతీమణి సరోజన సహకారంతో తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ అధ్వర్యంలో ఎల్ వీ ప్రసాద్ సిబ్బంది రవి ప్రసాద్ ద్వారా కార్నియా సేకరించారు. కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపి, సర్టిఫికెట్ ఇచ్చారు. కార్యక్రమంలో బంధుమిత్రులు, అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, సలహాదారులు డా .రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి శంకర్ రావు యాదవ్ , ఉపాధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, కేదారి ఉన్నారు. ఎస్ఆర్ఆర్ తోట శ్మశాన వాటికలో బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య సత్యనారాయణ అంత్యక్రియలు జరిగాయి.



నేత్రదానం సర్టిఫికెట్ ను కుటుంబ సభ్యులకు అందిస్తున్న ఎల్ వీ ప్రసాద్ టీం

# ఏడేండ్ల తర్వాత ఇంటికి..



**వరంగల్ వాయిస్, హనుమకొండ టౌన్ :** 2015 సంవత్సరంలో హనుమకొండ యాదవ నగర్ కు చెందిన లక్ష్మీ అనే మహిళ తన కుటుంబం నుంచి తప్పిపోగా.. చెన్నైలోని అన్బగం రిహాబిలిటేషన్ సెంటర్ వారు చేరదీశారు. వారు ఆమెకు మానసికపర చికిత్స అందజేసి ఆమె వివరాలు సేకరించే క్రమంలో హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాదవ నగర్ కు చెందినదిగా గుర్తించారు. అక్కడి నుంచి వారు హనుమకొండ సీఐ శ్రీనివాస్ జీ కి సమాచారం ఇవ్వడం తో వెంటనే స్పందించి ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేసి వీడియో కాల్ ద్వారా ఆమెతో మాట్లాడింపజేశారు. అనంతరం ఆమె భర్తను, కుమారుడిని చెన్నై పంపించి శనివారం వారి ఇంటికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సుమారు ఏడు సంవత్సరాల తర్వాత లక్ష్మి కూతురు బీటెక్ ఫస్ట్ ఇయర్ లో ఉండగా తప్పిపోయినదని ఆమె కూతురు బీటెక్ పూర్తి అయ్యి వివాహం కూడా జరిగినదని తెలిపారు. ఇప్పుడు ఆమె కూతురుకు ఒక కూతురు ఉందన్నారు. లక్ష్మీ కొడుకు, కూతురు తల్లిని చూసి చలించిపోయి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె కూతురు మాట్లాడుతూ.. మా అమ్మ ఆచూకీ తెలియకపోయే సరికి చనిపోయినది అనుకున్నామని, హనుమకొండ పోలీసుల కృషి వల్ల వద్దకు చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం సీఐ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ.. లక్ష్మీని ఆమె కుటుంబ సభ్యులతో కలిపినందుకు ఆనందంగా ఉందన్నారు.. లక్ష్మీ మాకు, మా ఏసీపీ కిరణ్ కుమార్ కు రాఖీలు కట్టి మమ్మల్ని మరింత ఎమోషనల్ గా చేశారని తెలిపారు .ఇట్టి విషయంలో సహకరించిన అన్బగం రిహాబిలిటేషన్ సెంటర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ హన్మకొండ సీఐ శ్రీనివాస్ జీ, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో హన్మకొండ ఎస్సై గడ్డం ఉమ, సిబ్బంది, నాలుగవ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, లక్ష్మి కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రేపటి తరానికి తెలిసేలా వజ్రోత్సవాలు

## తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ వాయిస్, వరంగల్ టౌన్:** రాష్ట్ర వజ్రోత్సవ వేడుక విలువ ప్రాధాన్యాన్ని ఈ తరాలకు, రాబోవు తరాలకు గుర్తుండి పోయేలా ఘనంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పోస్ట్ ఆఫీస్ ఆవరణలోని రాణి రుద్రమదేవి సెంటర్ నుంచి సీకేఎం కళాశాల వరకు ఫ్రీడమ్ ర్యాలీ కార్యక్రమాన్ని ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే నరేందర్, కలెక్టర్ డాక్టర్ బి. గోపి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవత్సవ కోట, అదనపు కలెక్టర్ హరి సింగ్, డిప్యూటీ మేయర్ రిజ్వానా జమీన్ సుల్తానా, సంబంధిత జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోందన్నారు. కళాశాల ఆవరణలో ఎన్ సీసీ విద్యార్థులు ద్వారా గౌరవ వందనం స్వీకరించారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL. TELANGANA STATE. NEWS NETWORK INCHARGE : SAMALA SURYA PRAKASH, CELL: 9849943339
RNI : TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com